ఆనందరామాయణము

బ్ర॥ శ్రీ శ్రీరాముల సచ్చిదానంద శాస్త్రిగారి [illegible]

యుత్తనపెద్ది సత్యనారాయణ (రా) ప్రభృతి [illegible]

సారకాండ ౧.

[illegible]

బ్ర॥ శ్రీ న్యాయవేదాంత విద్వాన్, [illegible]

అద్దూరి సీతారామ శాస్త్రులవారిచే

పరిష్కరింపబడి

[illegible]

[illegible] సమానాధికులు [illegible]

వ్యాఖ్యానము ([illegible])

బ్ర॥ రా॥ శ్రీ [illegible] అండ్ సన్సు [illegible]

ప్రకటింపబడిన

[illegible]

1930.

Price Rs. [illegible]

విజ్ఞాపన.

పాఠకమహాశయులారా! పండితమహామహులారా!

నేను వ్రాసిన యీ యానందరామ శతకమునందు ననేక విధములగు నెఱసులుండును. సంధిధ్వని భావార్థాలంకారములయందేమి, లక్షణమందేమి నిండియుండు చ్యుత సంస్కారములను రసగ్రహణ పారీణులు మన్నింతురుగాక యని వినయ పురస్కార నమస్కార శతంబు లర్పణఁజేసి ప్రార్థించుచున్నాను.

శ్లో. "తద్వాగ్విసర్గో జనతాఘవిప్లవో
యస్మిన్ప్రతిశ్లోక మబద్ధవత్యపి
నామాన్యనంతస్య యశోఽంకితానియ
చ్ఛృణ్వంతిగాయంతి గృణంతి సాధవః."

అను భాగవతోక్తి ననుసరించి భగవంతుడగు యానంద రాముని యశం బభినుతించినందులకు పండిత పామరులందరు క్షమింతురుగాక.

ఇట్లు బుధజనవిధేయుఁడు
గ్రంథకర్త
ముత్తనపెద్ది సత్యన్నారాయణ (కవి)
సోమవరం

శ్రీరస్తు

పీఠిక

భారతీయ సోదరులారా!

శ్లో. "కలౌ పాపైక బహుళే ధర్మానుష్ఠాన వర్జితే
నామసంకీర్తనం ముక్త్వా నృణాం నాన్యత్పరాయణమ్.

అను విష్ణుపురాణ వచనముచే ధర్మానుష్ఠాన రహితమైన కలికాలమునందు భగవన్నామస్మరణకన్న నన్యమైన మోక్షోపాయము లేదని పెద్దలచే నిశ్చయించఁబడినది. గాన కరుణాపాత్రుఁడగు పరమేశ్వరుని యనంతావతారములలో నగ్రస్థానము వహించిన శ్రీరామచంద్రావతార యశఃపుంజము పవిత్రమా శ్రీరామనామముచే నాబాలగోపాల విదితమై యున్నది. "స్వయంతీర్త్వా పరాంతారయేత్" అనగా తను తరించి నొరులఁ దరింపఁ జేయవలయునను న్యాయముచే నానందరామ శతకమును లోకోపకారార్థమై బ్ర॥ శ్రీ॥ ముత్తనపెద్ది సత్యనారాయణగారిచే రచియింపఁబడినది. ఇవలి విషయములు విమర్శింపగా నాధ్యాత్మికములని 'ఆనంద' 'రామ' యను శబ్దద్వయము వ్యుత్పత్తిచే బోధించుచున్నది. భక్తిజ్ఞాన వైరాగ్యములు యిందలి ముఖ్యవిషయములని నొక్కి వక్కాణించ తగినవై యున్నవనుట కతిశయోక్తి యేమియూ లేదని యింపుమూలముగా భక్తులకు వెల్లడిఁ జేయనైనది. ఈ పాత్రమును జనులందరు భక్తియుక్తముగాఁ బఠించి భక్తిజ్ఞాన వైరాగ్యముల నందుదురుగాకయని యింతటితో విరమించనైనది.

ఆర్యావృత్తము.

శ్లో. పాయాదశరథ్యాపాకీణకుణపరాత్పరః పురుషః
ఆనందైకసున శ్రీరామః కృతిపుంచ గ్రంథకర్తారమ్.

ఇతి

న్యాయవేదాంతవిద్వాన్-ఆయుర్వేదవిశారద
అడ్లూరు సీతారామశాస్త్రి,
భద్రాచలం దేవస్థానం పండిట్.

ఉపోద్ఘాతము.

దైవప్రార్థన.

మ. నరజన్మన్ జొరి మౌనివారి కులకాంతన్ గోరి సత్కాననాం
తరమున్ దూరి మృగంబుఁ జీరి, సతిసీతన్ జారి యామీఁద వా
నరులన్ సేతువుఁ గేరి రావణుని సంతానంబు వేఁ జీరి భా
ర్యారమన్ జేరి తా నయోధ్యఁ దేరిన మహాయానందరామా! ప్రభో.

పుత్తనపెద్ది సత్యనారాయణ (కవి),

సోమవరం.

శ్రీ రాములు

శ్రీ శుభమస్తు.

ఆనందరామశతకము.

శ్రీరామా! రమణీయనీలవపుషా! సీతామనోనాయకా!
ధీరోదారగుణాలవాల! విలసద్దేవావళీపూజితా!
పారావారగభీర! శోభనకరా! బ్రహ్మాండభాండోదరా!
హారాలంకృతకంబుకంఠ! విమలా! ఆనందరామా! ప్రభో. 1

మ. సకలోర్వీభరభారవాహ విపులస్తంభోపమానద్వయ
ప్రకటోత్తుంగభుజా భుజాబలసమగ్రవ్యాధసేనాధిక
ప్రకరద్వేషణ లోకభీకరకరా పద్మాక్ష సుత్రామత్ర ది
వ్యకలాకాంతికలాపభక్తవినుతా ఆనందరామా! ప్రభో. 2

శా. నీపాదాంబుజసంస్థితంబయిన సున్నిగ్ధార్ద్రిస్వశ్రీయ సం
బాపీయూషరసానుమోదమునమున్; పద్మాక్ష విశ్వంభరా
గోపాలా! రఘునందనా! యనుచు భక్తుల్బాడు పూజారతి
వ్యాపారంబొడఁగూర్చి కావగదవే ఆనందరామా! ప్రభో. 3

శా. నీపాదాంబుజసేవఁజేయునెవడేని బ్రాహ్మణోత్తముడో
పాపాత్ముండో యసత్యవాదియొకులభ్రష్టుండో మిథ్యాత్ముడో
గా, పాషండమతస్థుడైనను సరే కైవల్యమున్బొందు నం
చాపద్బాంధవ నీ వెబల్కితివి గాయానందరామా! ప్రభో. 4

మ. (1)వసుసంతానకులాగ్రగణ్యుడవు దివ్యంబౌ (2)వసుర్గాత్రుడౌ
వసుధానాధుడవర్క, పునర్వసు దినంబందుచ్చలగ్నస్థమౌ
(3)వసుదైవోద్భవుడౌ, వసుంధరసుతావాత్సల్యుడౌ నీకుయే
వ్యసనంబుల్సమకూరు రక్షణకునై యానందరామాప్రభో.5

మ. జనితానంతఃకరుణాకలాపకరుణాసాంద్రామహేంద్రాద్రి(4)ఖ
జ్జనలోకేశసమర్చనాంఘ్రియుగళాబ్జాబ్జాబ్జనేత్రేక్షణా
మనువంశాబ్జసరిత్పతీ పతితకల్మాషాగ్రపాప్మాసమూ
హానిగూఢస్వభావాభిరూపవిభవా ఆనందరామాప్రభో. 6

శా. మానవల్మానసమందునిల్పి నిను సన్మానోగ్రభావోచితా
నూనంబౌ పరమార్చనల్సలుప; దీనుల్దీనదత్తాపయో
దీనన్గావుమటంచు వేడ, వరదాద్రీశ తగాదంచు నీ
ధ్యానానందమునందుడెందమమరెన్ యానందరామాప్రభో.

శా. స్తన్యప్రాభవ కాలమంమ జననీస్తన్యప్రపానంబు ని
ద్రన్యస్తంబు, పరిభ్రమంబు తదనంతరంబెన్న చాంచల్యభా
లన్యాయంబటు విష్టపాంథమగు లీలాయవ్వనంబై చనెన్
అన్యంబేమియులేదు దీనవరదా ఆనందరామాప్రభో. 8

మ. జలదాకారసురార్చితాంఘ్రియుగళా చంచత్తటిద్భ్రుక్సము
జ్జ్వలలావణ్యవిలాసభాసుర జనవ్యామోహచిత్తోద్భవా
విలసత్కౌస్తుభకంఠహార సలిలావిర్భూతనేత్రద్వయా
అలఘుప్రాభవ(5)రాజరాజమకుటా ఆనందరామాప్రభో.9

(1) సూర్యుడు (2) శ్యామలం. (3 నవమీతిథి.
(4)స్వర్గము, ఆకాశము. (5) రాజులకురాజులైన మహారాజులకు.

మ. నయసంపత్తికినాలవాలము జనానందోద్భవఃకారణం
బుఃయుమూల్యంబగులోకభూషణముసౌపూర్ణాగ్రణీ రాఘవా
స్మయదూరాయసితాంబుదాంశువపుషాభాచిన్మయానందఅ
వ్యయలోకోత్తరభాసమానరుచిరా ఆనందరామాప్రభో.10

మ. జగదాధార జగత్స్వరూప స్వజగజ్జాలోదరా సాదరా
పగథారావిలసత్ప్రవాహనిహతః పంకాత్మపూజార్చితా
నిగమాతీత నిరంజనా నిగమవాన్ నిత్యోదయా నిర్గుణా
ఢ్య గభీరా శరణాగతార్తిహరణా ఆనందరామాప్రభో.11

శా. నీనామాంకితదివ్యవృత్తముల నెన్నేఁబాడఁగా నాల్కకున్
నీనీలాంబుద దేహమున్గనెదు సాన్నిధ్యంబులీకండ్లకున్
నీ శ్రీరేజపదద్వయార్చనలఁ బాణిద్వంద్వమున్ నెమ్మదిన్
ధ్యానేచ్ఛన్నిడుమెన్నిజన్మములకున్ యానందరామాప్రభో.

మ. సవనంబుల్గ్యానరించియజ్వలునుభాస్వత్కర్మకాండంబులన్
సవరించంతయునైష్ఠికుల్ ధనులు(6)యాచ్ఞావృత్తిచేసప్తసం
తువులన్నిక్రృపచేఁదరింతురట వ్యర్థుండన్నిటన్నొప్పెషణ
వ్యవసాయుండవుగానగావుమననున్యానందరామాప్రభో.

మ. జగతీచేతనులక్క్రిమక్రిమముగా సారంబు హీనంబుగా
గ, గతాయుర్దశ, నిత్యకర్మల తిరస్కారోదయప్రాప్తి, పా
పగతాంతర్గతమానసేచ్ఛలును సంప్రాప్తించె నానాటికిన్
యుగచాల్లెచెను నీపెదిక్కు వరదా ఆనందరామాప్రభో.14

(6) దానప్రవృత్తి.

శా. నోరారన్నినుఁ జేరికిల్బిషములం దుఱింపఁగదే రాఘవా
క్రూరారివ్రతతిర్లవిత్ర సుజన (7) క్రుష్టావనా దీనద
యా రామా యరవిందలోచనయనన్ గాపాడి రక్షించి న
న్నారాజేసెదవా? దయార్ద్రహృదయా ఆనందరామా ప్రభో.

శా. కామాధారనితంబి నీమణులు శృంగారంబుగా, రాక్షస
స్తోమంబు(8)ల్సముదాయమృత్యువుగ, నెంతో ప్రీతినధ్యాత్మిక
స్వాములేర్వదరహాస్యమంచుఁ బొగడన్ సర్వత్రసంపూర్ణమా
శ్యామా! తారకనామ! కావగదవే! ఆనందరామా! ప్రభో.16

మ. ధనమాశించి మదద్విరేఫముల చందంబొప్పనైశ్వర్య వం
తనరాంధక్షప్రముఖాళిగొల్చియనృతాన్యాయాపథంబూనినే
ధనమార్జించుటె కాలమున్గడపితిన్ దామోదరా! సాదరా!
అనఘా! యెట్లుకృతార్థుజేసెదవొ నన్నానంద రామా! ప్రభో!

మ. మతియందెప్పుడుమాయచేతమిళితంబైయుండులోకక్రియా
రతిచేఁ గుమ్మరిసారెవోలె దురభిప్రాయంబులోఁ జేసి తి
ర్గితి నజ్ఞానుఁడనౌటచే నిపుడు వృద్ధైనాకె నీశక్తి; ధ
న్యతఁ జేకూర్పుము సంస్మరింతునిక నిన్నానందరామా ప్రభో 18

మ. అరుణాబ్జంబునకంటె కోమలమునై యందంబునై యెఱ్ఱనై
(9) మురువై మోదకరంబునై విమలమై ముక్తిభక్తావళీ
పరమోత్కృష్టవరప్రదాన నిలయంబై యొప్పు నీపాదముల్
యరలేకుండ భజింతు నెమ్మనమునందానంద రామా ప్రభో.19

---

(7) ధ్వనితోఁ గూడిన రోదనము. (8) యుద్ధము. (9) ప్రేమ.

శా. రాజుల్ రాజనవృత్తి రూని తమసాంరాజ్యంబుల న్వీడి ని
ర్వ్యాజంబొప్పఁ దపోవనంబులను సవ్యాసక్తి నర్చింప, నో
రాజీవాక్ష నిరర్థకుండను దరిద్రాత్ముండ నేపాపి న
వ్యాజా! నా మదినిన్ను బొందెగను మాయానంద రామాప్రభో.

మ. జననంబాదిగ బాల్యమంతయును స్వేచ్ఛావృత్తిచే నిద్రచే
జననీస్తన్యముచే నిరంకుశ మహాసామ్రాజ్య రాజన్యు జీ
వనముంబోలియు నాటపాటలవృథావ్యర్థంబయె న్లోక మో
హనలీలానుగతస్వరూపశరణం బానంద రామాప్రభో. 21

శా. ఐదారేడులనుండి యవ్వయము త్రైయాద్యంతశూన్యుండవౌ
నీదావ్యాకృతిబింబితంబులగు సుస్నిగ్ధాక్షరాభ్యాస వి
ద్యాదాయంబున శిక్షలో మెలగితిన్ యత్యంతమోదవేదవే
ద్యాదామోదరనీ వెరిగ్గ మనుపన్ యానంద రామాప్రభో.

శా. * తేజస్సాంభవమంకురించిపొగరెంతే నిమ్మడింపంగ దు
ర్వ్యాజోపాయములన్ (10) స్మయోన్నతి మనోవ్యాపార మున్నెల్పియి
చ్ఛాజాగ్రత్తలు కామినీమణుల కచ్చన్నిల్పి (11) వ్యర్థాతి ని
త్యా జన్మాంతర పాపముల్పిదుపరా యానంద రామాప్రభో.

శా. రాగంబిట్టిడగాగుల్దుష్టులు గళతాంత్రిదుల్మోహా (12) తృష్ణాంతరా
మూగా కైతవకార్యసంఘటనచే మోహించి లోకంబునే
భోగుం జేసితి సామ్ములిమ్మడిగ కారుల్బల్కియ శాంతిమున్
(13) ఆగూభావము చేఁ దరింపుమనఘా యానంద రామాప్రభో.

(10) గర్వము. (11) నిరర్థకం. (12) ఇష్టమైనవస్తువును పొందుటయందు వేగిరంబడుట. (13) అంగీకారము.

మ. ధనసంపాదన పాండితీమహిమచేతన్ లోకమందెంతయో
ఘనమార్జించుటఁజిన్నపెద్దలను సంఘంబందుమర్యాద పె
త్తనముల్గల్గుట (14) గోలగుంపువడిచిత్తంబుత్తలంబందెన,
న్ననన్నుమాసింపకనీవెగావవలయున్ యానందరామా ప్రభో.

శా. *రేతఃపాటవమెంతయో యుడుగ నేశేయింబవళ్ళెంతయో
వాతశ్లేష్మములంకురించి యధికంబై దేహదార్ఢ్యంబులో
జైతత్వంబు విభిన్నమై తనువు నన్నాధివ్యథలూన్చగ, దై
త్యా(15)తీవాంతకసత్కృపాంతరహృదా ఆనందరామా ప్రభో.

శా. చాపల్యంబుననాతురుండనై నేస్వాతంత్ర్యమున్బానియే
దోపైనన్కవచంబువేసుకొనఁబోదు న్నైననావశ్యతన్
కోపోద్రేకముచేత నాత్మజులపైఁ గూర్మిన్, నినువేడ క
(16)న్యాశాస్తిన్ యనిశంబు దీనవరదా! ఆనంద రామా! ప్రభో!॥

శా॥ కన్నుల్గానగరావు, కాళ్ళునడువంగాలేవు, యత్నించి నే
విన్ననీవినులుపాటుఁదప్పె, తనువున్నీడ్వాఁడు, దార్ఢ్యంబు బ
ల్సన్నంబౌను, శరణ్యమీవె జలజాక్షా! దీనదక్షాధిపా!
అన్నింబేమియులేదు నీస్మరణతో యానందరామా! ప్రభో!

మ॥ మరణాసేహముఁనందు నాతురమయంబై శోషకాసాది దు
ర్భర(17)యానాహ,వమీ18కిలాస,వివిధవ్యాప్తోగ్రమై శ్లేష్మబం
ధురమై సంస్మృతిలేక యుండ నెటులందున్నీదు పూజాస్మృతుల్
అరుణాబ్జచ్ఛదలోచనా! అభినుతుల్యానంద రామా! ప్రభో!॥29

---

(14) స్త్రీ; గల్లంతు * రేతస్సు (15) అతిశయము, (16) ఇచ్ఛ.
(17) మలమూత్రములుఁ గట్టుట. (18) జోబ (బుబ్బు)

శా॥ నీవాధారము నీవె జీవనము గుర్ నీవే శరణ్యంబు న
న్నీవేఁ గాచెడువాడవీవె వరదుండీవే సమర్థుండవీ
వే ప్రాచ్యుండవు నీవె సర్వమవు నీవే నాకుదిక్కంచు గు
ర్వ్యా! వాత్సల్యత వేడుచుంటిమదిలో నానందరామా! ప్రభో!

శా॥ లెక్కంబెట్టినఁ బెక్కు దైవములు వేలే సెందరో శ్రేర? వా
రొక్కండున్నిను(బోలగల్గు జగిలో నూహింప లేశాంశమం
దొక్కింత్రైనను సాటియా? కపులకునో్న జక్ మరుత్తూనాతికిఁ
(19)వ్యక్త్కర్తాకొఅగొప్ప లెన్న వశమా? ఆనంద రామా! ప్రభో

మ॥ ఎలకున్నొత్తరముప్పతిల్లఁ గలుషంబెంతేనిఁ గావించి ని
స్తులపాపాత్ముఁడనై సమస్తముమదాత్మసౌఖ్యంబునన్మిథ్యగా
దలపుందాలిచి సంచరించితిని వ్యర్థంబయ్యెఁగాలంబు రా
యలచూడానుణి! కేల్మొగిడ్చితిని నీకానందరామా! ప్రభో!॥

మ. మనుమార్గంబులు లేక నీకృపకుఁ బల్మారెంతొ జోహారు జే
సిన నీవాకలుపాత్ముప కములఁ భస్మీభూతముజ్జేసు వం
చనుదార్ఢ్యంబున నిన్నెనమ్మిమది నశాంతంబునర్పింతునో
యనఘా గాఢదయన్నొసంగనగునాకానందరామా ప్రభో.

మ. విలసద్బాలమృగాంకభూషణ ధనుర్విచ్ఛిన్న పాండిత్య కీ
ర్తిలలామంబును, కర్కశాదృశశిలన్ దివ్యస్ఫురద్రూపము
జ్వలకాంతామణిగానొనర్చినవుచాబ్జపాణీపాదద్యుతుల్
యలరారన్ స్పృశియించునాపయిననో యానందరామా ప్రభో.

---

(19) విశారదుఁడై.

మ. హృదయస్థానముయోగ్యమై విమలమౌ (20) హీంత్రికాని కాచ్ఛాదికా
స్పదమై పుష్కరపూర్ణవీచికలసద్వాఃప్రవాహైకమౌ
నదిగాన్; భక్తజనవ్రజసంకలితసంతాపంబులన్ జెందునా?
వ్యథలెందైన జనింపగాఁగలుగునా? ఆనందరామాప్రభో. 35

మ. సకలోర్వీజనిలోషధీ సముదయస్వామీ ప్రకాశోపమ
ప్రకటోద్యద్యశుడైన యోషధినగః పార్థుండు నీదూత, నీ
పునఁ సత్త్వమ్ము రెంపు మూర్తివటుటన్ పూజించు నీభక్తసం
ఖ్యకు (21) నభ్యంతమదెట్లు గాఁగలుగనో నానందరామాప్రభో.

మ. సరవిన్నీదుకృపార్థులౌచు మనసా సంస్తుత్యములే యుచున్
కరములో న్నైవేద్య భక్తసంఘములకై కాంక్షించి కీలాలధీ
చరణాబ్జాధిపులైన స (22) త్కరము లిచ్చన్గూర్చి పూజింపరా?
యరవిందధ్వజమధ్యనృత్తివి వరా ఆనందరామాప్రభో. 37

మ. (23) ప్రతలాలంకృతశంఖశార్ఙ్గకలసద్రాజీవచక్రాంకముల్
విస్తృతశాఖలందు తామరసదీప్తిస్తోమము ద్రేహాసం
గతమౌ శ్యామలవారివాహ విలసత్కాంతిచ్ఛటారేఖలే
వ్యతిరేకంబును దెల్పునీకుహరికిన్ యానందరామాప్రభో. 38

మ. ధరపై నెట్టియదృష్టపుణ్యములచేతన్ వైభవోపేతులై
శిరమున్ గౌరవగౌరవమ్ములెసగన్ కౌసల్యయుం ధాత్రియున్
అరయస్వీయమ్ముఁ బొందెనట్టిదగు సవ్యాత్మీయసంబంధభా
గ్యరమాశోభనమూర్తివైన యనఘా! ఆనందరామాప్రభో

(20) ఖర్జూరము. (21) తెగులు (రోగము)
(22) కానుకలు. (23) అరచెయ్యి (చాచినవేళ్లరచెయ్యి

మ. సకలంబౌ కలుషంబడంగుటకు నిచ్ఛావృత్తి నాత్మీయమా
ర్గకుశోద్భూతమునర్ఘ(24)వృషక్రపముదముల్బ్రాంక్షించి విప్రిక్షించిమా
నకనర్పించెద నెమ్మదిన్గలుషసంతానాపహారా! సుస
వ్యకటాక్షేక్షణముల్ని గుడ్పు మమలా! ఆనందరామాప్రభో.

మ. వనజాప్తాన్వయసంభవాగ్రకచభాస్వద్రత్నరాజంబ శాం
త, నవాంకూరనితాంతకోమల మహాతారుణ్యలావణ్యనూ
తనకృష్ణాభ్రరుచిప్రచార తనుసౌంద ర్యామలా! కోమలా
అనుకమ్రాభరణా! మహావితరణా! ఆనందరామాప్రభో.

మ. అరుణాబ్జద్వయ ఫుల్లనేత్రయుగళా! అబ్జాలయానాథ! సా
గరదివ్యోటజ! కంబుకంఠ గళితగ్రైవేయమాలా! త్రిలో
కరసప్రాభవపూత నిర్ఝర మహాగంగోద్భవః పాద ని
త్యరుచా! చారుశరీర! రాఘవ! మహాయానందరామాప్రభో.

మ. జలజాతాసన పాకశాసన గిరీశాదిత్య బృందారకా
వళిపూజార్చిత భాసమాన నళినద్వంద్వాంఘ్రిసంస్థిత్య పూ
విలుపాండిత్య మతిప్రతాపుఁడగు నవిశ్వాంక*వప్తా! మహే
(25)జ్యాలసచ్చక్రమవక్రవిక్రమకళా! ఆనందరామాప్రభో 43

శా. పాపిత్వ కాలమునందు లేచియు ననసంబంధక్రియాలోలుఁడో
లా త్రివాత్మికలంపటుండనయి కాలంబంత లీనంబుగా
వీతజ్ఞానుఁడనై చరించితిని పృథ్వీనాథ! దీనావనా
ఢ్యా! తూర్ణంబుగనన్నుఁగావనగునో యానందరామా! ప్రభో!

---

(24) పుణ్యం. (25) మహా + ఇజ్య = మహేజ్య = మంచికులమునఁ బుట్టిన
వాఁడు. * తండ్రి

మ॥ శరణార్థార్థిజనవ్రజంబుల దయాస్వాంతంబునన్నంతతా
దర(26)హార్ద్రాధికధర్మచిన్తల నితాన్తాప్తి గ్రహింపఁబ్రోవఁగా
బిరుదుంగల్గినీవు నాపరముగా భీతేల? కాలాంత చ
ర్యరుచిప్రాభవభవ్య! కావనగునో యానందరామాప్రభో.

మ. అరయన్ కుమ్మరిసారెవోలెఁగపులవ్యాప్తిన్ సదాబొంగర
బు రహిన్ గాలుఁరచిత్తమట్లు, తటినీపూర్ణప్రవాహంబు బో
లి, రయంబున్, కుటిలంబుతోఁదరయుఁబాళిన్వైకమైపూగి నీ
యరలేకుండఁగఁజేసెనీవెగతిసు మ్మానందరామాప్రభో. 46

శా. నానాజన్మలపాపమో విమలపుణ్యంబో మరేభాగ్యమో
కానీదుర్లభమా మనుష్యతనువున్నంటి న్ధరిత్రి(27)న్నమా
ధానవ్యక్తిని నీసమార్చనలు నీధ్యానంబులన్జేయ ధ
న్యా! నాకెల్లపుడున్యోసంగుముదయన్ యానందరామాప్రభో.

శా. ఆలింగూడక యున్నకాలమున దివ్యక్షేత్రసందర్శనో
ద్వేలాత్మన్చరియించితిన్ చెలులతో వీక్షార్థమో చిత్రము
ల్గాలించంగనో; కాంతలన్గనగనో; కాసిన్వతీయుండనై
వ్యాళాకోళముకైనఁదల్పనయితిన్ యానందరామాప్రభో.

మ. దిననాథాన్వయరాజరాజమకుటా! దీనావనా! లోకమో
హనమాయామనుజాకృతీ! సకలవిద్యాపారగా! సర్వదా
మనసోత్సాహముచే నుతించెదనుసుమ్మా సత్కృపన్జేయు న
న్ననయంబున్బహునీతికోవిదునిగా నానందరామాప్రభో. 49

---

(26) ప్రేమ. (27) సంశయము.

మ. జలదాకారము, చంద్రబింబసమభాస్వచ్ఛాంతమందస్మితా
మలమౌ మోము సహస్రపత్రకమలంబై కన్పడన్ దివ్య,చా
రు లసచ్ఛోభన సత్కృపేక్షణముల్ గోమావళీతీరు,కా
హళిమై నీరసికత్వముల్ దెలుపునో యానందరామాప్రభో. 30

మ. సకలంబౌ కలుషంబడంగుటకు (28) శస్తంబై మహోత్కృష్ట
మౌ సుకృతంబున్ యశమున్ గణించుటకునై చూడన్నభవత్పూజ
మానక నెల్లప్పుడు సల్పగల్గ దౌకొ ధన్యా అన్యమేమున్నదో
యకలంకా సకలానుకమ్ప హృదయా యానందరామాప్రభో.

మ. కులకాంతన్ గొనిపోయినట్టి పరమహాపాత్రి నైదోడు ని
స్తులదోషజ్ఞుని కేచరుం దనకు బంధుత్వంబు హర్షించి ని
శ్చలమై శాశ్వతమైన జీవన మొసంగన్నీచౌనంగన్; మది
న్నల కేముండును బాద్రుశాదులకిలన్ యానందరామాప్రభో.

మ. మృదులంబై బహుశోచనీయమయి భూమిన్సజ్జనస్తోత్రి పా
త్రదమై, పండితపామరాదరము నై రాజిల్లు నీ దివ్య కీ
ర్తిధునీ(29)రంగతరంగసంఘముల నెత్తిన్నుంచి హర్షించడో?
వ్యథలన్దూరడొ? ముక్తిగైకొనడొ యానందరామాప్రభో.

మ. బలవద్వేషణకోటికెల్ల పరుష వ్యాపారపారీణ దో
షులు నైదీనులు నైన బాంధవుల పైసోత్సాహకారుణ్య భూ
తలకన్యామలచిత్తవిభ్రమలసదాత్రిజీవరోలంబ భా
వ్య లసచ్ఛోభన బాంధవుండనుసుమా ఆనందరామాప్రభో.

(28) శుభము. (29) ధ్వని

మ. పదనేత్రామలతాపసాధిపువధూపాషాణ లీలాకృతిన్
పదపంకేజరజంబుచే విమలమౌ వామాకృతిన్జేసిన
ట్టిదయో నీపదపద్మయుగ్మమును రూఢింగొల్వగానేల నా
వ్యధలండిందను? ముక్తిఁబొందనరుదా? ఆనందరామప్రభో.

మ. అనమోద్యత్సమరప్రతాప నిపుణవ్యాపారపాండిత్య సా
హస*యాపాసనశేము(30)పీషునటనోద్యత్సద్గుణః కార్ముక
ప్రసవాంభోజకరా ఖరాదినిధనా పాపౌఘనిర్వాపణా
వ్యసనానీకముడంచిపుణ్యమిడుమా యానందరామప్రభో.

మ. కమలాప్తాన్వయభూషణా దశరథక్ష్మాపాత్మజా కౌశికో
త్తమఘాతాద్రిజన కాత్మజాప్రియ పిత్రాజ్ఞారణ్యసంచార చి
త్రమహీధ్రోత్కటజ రాక్షసాంతక మునీంద్రస్తోమసాకల్యభా
గ్యమ పాప్మపరివర్జనా(31)గిడిగిడుల్యానందరామప్రభో.

మ. భయములోర్వగసన్నుతించెడినభస్వాన్నాత్మజుండే మహా
త్మ్యయశేషస్థితిముఖ్యదైవముగనామోదించిసోత్సాహియై
నయసంపత్తిని గొల్చెచిత్తమ నితాంతంబున్మహాభక్తి న
వ్యయునారాధనసల్పు హార్ష కొందవుగా యానంద రామా
ప్రభుగా. 58

మ. జలజాతాసనవాసవాదులు మహాసంగ్రామరంగస్థల
ప్రళయంబౌ దశకంధరాంతమునకై ప్రార్థించ విశ్వంభరా
వలయంబందుమనుష్యమాత్రునిగ సత్వంబొప్పగ జన్మచే
సలరజ్ఞాలినవిష్ణుమూర్తివిసుమాయానందరామప్రభో. 59

---

* ధనురిన్యాభ్యాసము. (30) శేము పీ + ఇషు=బాణము.

(31) నమస్కారములు.

మ. ఇహలోకాధికభాగ్యభోగ్యములు కాసింతైననిత్యంబుగా
సహియించన్దగదన్న శాస్త్రములు సత్సాంగత్యసంపత్తిచే
విహితంబయ్యె సుఖావ్యయః పదవి నీవేయంచు నిత్యంబునే
నహముస్సన్నముఁజేసికొల్చెదను నిన్నానందరామాప్రభో!

మ. తనుకాంతుల్నవనీలమేఘరుచి సంతానంబులన్దూరి నూ
తనలావణ్యవికాసపేశల మృదుత్వంబొప్ప, కోదండ సా
ధనమౌ హస్తకుశేశయంబునను దైత్యానీకగర్వాపకృ
ష్యనితాంతద్యుతిగూఢమూర్తివిగదా! యానంద రామా
ప్రభో! 61

శా. దైవధ్యానధురీణులౌజనులకున్ దైన్యంబుహైన్యంబుగ
ల్గీవిశ్వంబునయంచునెంచెదరుగానీ, శాతకుంభంబు (32) కీ
లానహ్నిందపియించి ఘాతలను ద్రెళ్ళన్భూషణంబౌనుగా
దా, విశ్వాత్మక భక్తపాలనరతా! ఆనందరామాప్రభో!62

శా. భీలంబైబహుదుఃఖసంఘముల గంభీరంబు సంసార కీ
లాలస్తోమముదాటుటెట్లనుచు దోళాందోళనన్మాని పె
ల్లా (33)లాటంబునదాటెంబాదములచే నంబోధి నెవ్వండుది
వ్యాలాపంబునవానిఁగొల్చెదనునేనానందరామాప్రభో! 63

మ. వనధిన్వానరశిల్పకల్పితము దివ్యాధిక్యమౌసేతువున్
దనరన్ సర్వజగంబులన్దనరు ముక్తాహారతుల్యప్రశ
స్తనిగధ స్తవనీయసద్యశ నితాంతాధిక్యతేజాకృతిన్
అనయంబున్మదిలోనఁగొల్చెదమహాయానందరామాప్రభో!

(32) కీలా=కీలః=అగ్నిజ్వాల, (33) అరాటము.

మ. బలమావంతయు లేక జీవులను యల్పంబౌచు, సర్వంబునీ
యిలలో నశ్వరభంగురంబనగ నెంతేఁ సాంతమాచీమయుఁ
జలజాతంబునఁ జేరిచందురుని స్వేచ్ఛాప్రవృత్తి చుంబించమా
యాలువో ధర్మము రాదె? నీస్మరణచే నానంద రామాప్రభో!

మ జలధినున్బుద్బుదమాలికల్జననమై సాన్నిధ్యపానీయముఁ
కలకన్జేసిన వాగ్ఝకంపనముగాఁ గాక్షించితుచ్ఛాఖిలా
మలచే బుద్బుదులై నశించెదరు ఈశా! ఏమికర్మంబు నీ
వలనీనామను తేచ్ఛనివ్వనగు నాకానంద రామాప్రభో! 66

శా. నీకర్మంబుకు నీవెకర్తవని కాని పోని వాక్యంబుతే
వోకల్పించి సరోజనీదళజలంబుంబోలి యల్లాడెదా;
ఏకర్మంబుకు నీవుబాధ్యుడవుకానేకావ? కర్మస్వరూ
పా! కర్మాధిపసాక్షి! కర్మచలితా! పౌత్యక్షకర్మోజ్వలా
ధ్యా! కర్మంబులసద్గతిన్గొలుపు మోయానంద రామాప్రభో! 67

శా. నీనామస్మరణంబు హర్షమును పుణ్యంబున్మహాభోగము న్
నానాసంకుల పంకనాశము నగణ్యస్వర్గసౌఖ్యోదయం
బౌనంచుఁ వచియింత్రుసజ్జనులు రామా రామనామోజ్వలా
ధ్యానానందమయా! స్మరించెదసదా యానంద రామాప్రభో!

మ. పరమాహ్లాదమహాద్భుతంబులగు దివ్యానంతరూపంబులం
దు(34) రతశ్రేష్ఠములౌ దశాకృతులయుందుఁ రామ కృష్ణా కృతుల్
పరమాహ్లాదములందు రామచరితవ్యాసంగమం బెంతో ది
వ్యరుచి ప్రాభవమంచుసంస్తుతులు నౌనానంద రామాప్రభో!

(34) ఆసక్తి.

శా. శ్రీరాముండొక దేఁముడా? యతఁడు లక్ష్మీనాథుఁ డేయైన చో
నారణ్యాల్పి చరింపనేలను యరణ్యాంబందు; ప్రత్యర్థియై
పారావారము దాటనేల? తృటిలో భంగించ జేయుంచు ని
న్నా రాజేతురు సంశయాత్మకులునై యానంద రామప్రభో!

మ. అధమసుండగు మానవాధముని వాక్యాలాప సల్లాప దు!
ష్పృథవీధిన్ చరియించి సజ్జనులకున్ శంకాత్మకుండౌదువా?
పృథగాత్మీయశుభాశుభాధృతకరా! పూజోద్యయా! మాధవా!
వ్యథలన్ప్రాంసయొనర్చి కావుము కృపన్ యానంద రామప్రభో!

మ. తనయున్బిల్చియొ, సేవకున్బిలచియో, దర్పంబుకుంగ్రైనయం
తనో, దార్ఢ్యంబిసుమంతతగ్గినపుడో, తాఁదృప్తిఁగాభోజనం
బునుగావించినయడ్డో, డస్సినపుడో, మూర్ఘుండెయౌగాకని
న్ననకన్మానఁడు రామ! రామ! యని, ఓయానంద రామప్రభో!

మ. ఒకపట్నంబుకు నష్టదిక్కులను యెన్నో మార్గముల్గల్గి యీ
రకనేమార్గముఁబట్టి వచ్చినను పూరన్జేరుచందంబుగా
ప్రకటోద్దేశ్యముచే ననేకసురలన్ ప్రార్థింతురే వేళ, నో
యకలంకా, భవదర్చనాధ్వమొకదా? ఆనంద రామాప్రభో!

శా. ఆదిన్వ్యాప్తపసర్వకర్మముల దివ్యామోదమై చెల్వమౌఁ
గాదా యింద్రియపారవశ్యమని సౌఖ్యాలాపసల్లాప భా
గ్యాదాయంబునఁగన్ను మిన్నుఁగనక న్కాలంబు వెళ్ళించితిన్
ఆధారా జగదిందిరియార్థనిలయా ఆనంద రామాప్రభో! 74

మ. మునులన్ మానినులన్ కుమారమణులన్ ముఖ్యాళినిన్ మూర్ఖులన్
దనుజాళిన్, పరతంత్రులన్ విమతులన్ దర్పోద్ధతాధిక్యులన్
మనుపన్, మన్నిగొనంగ సత్క్రమధర్మర్త్యామ(?)సేవు వ
న్నయంబున్మనఃపన్నుతించెద సదాయానంద రామాప్రభో! 75

మ. ఒకరన్లోకములోన నూటికొకరయ్యో యొక్కండో నీపేరు తె
ల్యనివాడుండును సర్వవర్ణములలో నాబాలగోపాలమున్
కనరత్నాకరధర్మసంస్మృతులలో, కావ్యాలలోఁగూడనీ
యనఘాత్మీయక నామకీర్తనమెయానానంద రామాప్రభో. 76

మ. పరమాత్మామ్నాయము బాడుకొంచువిమలవ్యాసారపారీణతా
దరమామానసమందు, మౌనమునన్ ధ్యానించుబుష్యాళికా
ధరువౌ నెయ్యమ, గాధినందనుయగాధస్వాంతహర్షంబు, నై
ల్యగసోద్భూతశరీర వేడెదసదా యానంద రామాప్రభో! 77

మ. రసజాప్తాన్వయరాజ! రాజమకుటాగ్రిస్వామిసంస్తుత్య పా
దసరోజా(85)జలజాప్తనేత్రయుగళాంతవ్యాప్తమాసత్కృపా
రస సోత్సాహసుభక్తరక్షణ రణోగ్రిపోద్ధ ధం కాథ మా
థ్యసమధ్యానధణంఫణంథణయశాఆనంద రామాప్రభో! 78

మ. సుతుడంచున్విభుడంచుభర్తయనుచున్ శృంగారపుంజంబటం
చుతుపాసీయని, కాలుడంచుహితుడంచున్ దేవుడంచున్ మత్స్యం
చుతలంచన్; పితమానిసీతయు వతీస్తోమ ప్రజారాత్రుసా
సితవక్త్రింద విభీషణాగ్రజులకున్ శ్రేయస్కరంబౌచు భా
వ్యతరంబౌభవదీయమాయలు సదాయానంద రామాప్రభో! 79

(85) ఇంద్రియార్థః:—ఇంద్రియవిషయములగు శబ్దము మొదలైన పంచభూత గుణములు. (86) సూర్యుడు, చంద్రుడు.

మ. నరమాంసాశనుల ప్రవర్జనముచే నాకస్థులన్జేయు; పా
దరజంబందు నహల్యచీడుదొరఁగన్ స్థాపించ సుశ్లోకగా,
పరమామోదమునన్భజించు యనుకమ్పన్నోరుదివ్యేచ్ఛస
వ్యరుచిన్; గాక యథోగతేయగునునా కానందరామాప్రభో!

మ. అమృతాహారవిపక్షులందు కినుకన్ యశాంతమున్నిత్తు జే
యుమహాభాగ! సుగప్రకాండ కుశలోద్యోగాత్మఁ గోదండవి
క్రమధర్మా సుగుణాకరా రఘుకులక్ష్మాపాధిపస్తోమము
ఖ్యమ సాష్టాంగనమస్కృతుల్సలిపెదన్ యానందరామా
ప్రభో. 81

మ. అరయన్వేదముచేత సజ్జనవివేకాగ్రంబుచే భక్తిచేఁ
బరమానందముచే వెలుంగుపరమబ్రహ్మంబు, నిర్వాముఁడున్
స్థిరుఁడున్ యస్థిరుఁడున్ సమర్థుఁడగు నా జిష్ణుండు విష్ణుండు భ
వ్యరుచిప్రాభవుఁడున్ సనుస్తమవునీ వానందరామాప్రభో.

మ. హరకోదండవిఖండనంబెవని బాల్యక్రీడగాఁగన్గెత్వా
గరుడ్వాచున్జనకాన్షఁగాలినడకన్ కానన్జనన్ యెవ్వఁడా
సురవర్గ (37) క్రథనన్యపారతనుతాసూచించెభార్యాకుశౌ
ర్య రసంబెవ్వఁడు! అట్టివానిఁగొలుతున్ యానందరామా
ప్రభో. 83

మ. బలగర్వాంధవిపక్షసంఘములచెంప న్యాలధర్మాంతపున్
యలదైత్యాధిపు రావణాసురుని చర్యాధిక్య గర్వక్రియా
కలనోన్మాథుఁడవారిరక్షణ రతోగ్రిప్వాంతుఁడా కీర్తికా
వ్యలసచ్ఛ్లోభకుఁడనైన నిన్నుఁగొలుతున్ యానందరామాప్రభో.

(37) చంపుటయందు.

మ. సురలెల్లప్పుడుభక్తియుక్తులయియస్తోకార్చనల్ జేయుచున్
కరములోడ్చుదురేమహాత్మునకొ అక్రై కాంక్షించి రక్షార్థమై
పరమప్రీతిని; ఆర్తిరక్షణ మహావ్యాపారపారీణతో
ద్వ్యరతశ్రేష్ఠుఁడవై ననిన్నుగొలుతున్ యానందరామా ప్రభో.

శా. ఈలోకంబునువీడిపోవునెడ పాథ్యేమార్గమెట్లుండునో ?
ఏలోకంబో? ఎటో? అటేమియగునో? ఎంతేనిచింతింపఁగా
నాఁలోతింతయుగానరాదు శ్రుతులవ్యాపారమే గాని ని
త్యా! లోలాత్ముఁడనీవెదిక్కువరదా! ఆనందరామా! ప్రభో.

మ కరముల్గల్గిన సత్ఫలంబునకు నిన్గాంక్షించి పూజించెదన్
చరణంబుల్గలసత్ఫలంబునకు నీ స్థానంబుకై పోమెదన్
వరవక్త్రంబునుఁగన్న సత్ఫలముకై వాంఛించి నిన్పాడెదన్
అరలేకుండఁగ నెమ్మదిన్దలచినిన్నానందరామా! ప్రభో. 87

మ. కరుణాసాగర, సాహసాంక, విలసద్గంగానదీతుల్యపూ
తరసప్రాభవనామతారక! మహోదాత్తుఁడుండ దుగ్ధేందుకీ
ర్తిరమాశోభితదివ్యకావ్యరమణా! దీనుండ వ్యర్థుఁడ ని
త్యరతుండన్ కరుణించి కావగదవే యానందరామా ప్రభో. 88

మ. కలకాలంబెరిగో యెరుంగక మోదుష్కర్ముండనై పోవుటన్
కలశబ్దంబులఁజేతనైనవరకుం గష్టించి నీకీర్తనల్
పలురీతిన్ ప్రముదంబునన్ విమలసంపత్తిన్సదా పాడెదన్
యులపాపంబులడంచిముక్తినిడుమా యానందరామా ప్రభో.

శా. అంతంబున్గనలేని వేదములెన్నీ యాకారమున్వ్యక్తియున్
చింతన్జేయఁగ నేరవన్న నెవఁడీ జీవాత్మ దేవాత్మలన్
సాంతంబున్నని చెప్పఁగల్గునిలలోఁ జర్చించియర్చించియున్
అంతానంత, నితాంతమంతన మహాయానందరామప్రభో.

శా. మాయామూలమిదం (38) ప్రధానమన సామాన్యాధిక వ్యక్తిచేఁ
గాయోత్పత్తికి(39) భాగధేయమున సంకాశించితిన్మర్త్యగా
మాయాసంకులపంక (40) చంక్రమణ కర్మార్థంబు సంసారమే
వ్యాయామంబున ముక్తిఁ గాంచఁగలనో యానందరామప్రభో. 91

మ. జనులన్ సౌఖ్యములందుఁ దేల్చనగుగా జన్మించె నెవ్వాండిలన్
రణమందెంతయు దుర్నివారుఁడయిన యా రాక్షసేశ్వరున్ రావణున్
దునుమన్మారుతసూనుసద్రథముగా దోర్బల్యఁగ్రమించెనే
యనఘుండట్టి మహాత్ముఁ గొల్చెద సదా యానందరామప్రభో.

మ. ధనికుల్దర్పముఁ జేసియున్ నృపతులంతా దానముల్జేసియున్
మనుశాసనస్మృతులెల్ల వేదహిత సంకాశత్వతత్వంబునుం
గనగానౌ; ధనరాజ్యవిద్యలననా కాలేవుపుణ్యాత్మ ని
న్ననయంబున్ స్మరియింతు నెమ్మనములో నానందరామప్రభో.

---

(38) ప్రకృతి. (39) పూర్వకృతమైన శుభాశుభకర్మము.
(40) పలుసార్లు పరిభ్రమించునది.

మ. అమృతాహారులయజ్ఞతంత్రములచేనర్చింతు గాకెంతయున్
పరిముదంబేర్పడ భోజనంబులు సహస్రబ్రాహ్మణశ్రేణికిన్
కరిమమొప్పన్యేడఁగూర్తు గాక; యసమర్థవ్యర్థుఁడై నేనుర
మ్యమతిన్ బార్థనఁ జేతునెల్లపుడునిన్నానందరామాప్రభో.94

మ. అనిలోదుర్మతుఁగుహున్ విభీషణునికున్ బ్రాంశప్రభాభాసమా
ననితాంతస్తవనీయ సద్యశులు సొంపారఁగ నీవు, చంచత్కృపా
ఘనతన్ శాశ్వతమైన జీవితములన్ గల్గించవేమున్న ధ
న్యానన్ సత్కృపఁజూడవే సతతమున్ యానందరామాప్రభో!95

మ. ఎఱిగేభక్తులకోర్కెలిచ్చువరదా ఈశానసంస్తుత్య, భూ
సురపూజార్చితపాద, మన్మథశిరస్కృత్యాభగాత్రా, మహో
సుగవర్యుండగు రావణప్రియమా సోమాభిత్తుల్యాస్య ది
వ్యరమాశోభితపక్ష, దాశరథి, ఓయానందరామాప్రభో!96

శా. లోకాళిన్గనుతల్లి సీతయనయిల్లుందిద్దు భార్యాకదా?
సాకల్యంబుగ(41)నాకుసూనుకుశలస్వామీ నెగా? కాశిలో
శ్రీకంఠుండల జీవకోటిచెవిలోఁ జెప్పేటిగుట్టెంచ నీ
దౌకల్యాణతరంబు తారకమెగా? ఆనందరామాప్రభో! 97

మ. కనగాఁ నేడవజన్మరాముఁడయి రక్షోద్వేషిజన్మించుటల్
ఘనుఁడౌ వాల్మీకివాక్సుమావలిని సంకాశించుమీయామమున్
మనసారన్ రసికద్విరేఫములు పల్మారేకమై గ్రోలుటల్
యనఘా! నీదగుధర్మమార్గమెఁగనా? యానందరామాప్రభో! 98

మ. కరుణావాసము, ధర్మసుస్థిరము. లోకాళీ(42)నిదానంబు, నా
సురనిర్వాణమున్, ధనుర్ధరణమున్ సోత్సాహకామ్యమున్

(41) వల్మీకిఋషి. (42) ఆదికారణము.

పురుషాకారము సంస్కృతిందగిలి సొంపున్గాంచు నాజన్మ ని
త్యరుచిప్రాభవమందుఁగాక వరదా ఆనందరామాప్రభో. 99

మ. ధరణిన్ ముక్తిని గోరమానవుఁడు దైత్యారాతి సద్ధర్మ ప
చ్ఛరసీజోద్భవ గంగలో శిరము ముంచంజెల్లుఁ గాదన్న పు
ణ్యరతుండౌ కవివర్యవాల్మికి సుధా 43వ్యాహార మాధుర్య కా
వ్యరసంబందు నముంచనౌ శిరము నిత్యానంద రామాప్రభో.

శా. రామాయన్నను రామచంద్రుడనినన్ రామాయయన్నన్నరే
రాముండన్నను, రామిగాఁడన, నిగర్వజ్ఞుండవై నెమ్మి “న
న్నేమర్యాదనుగాని మానసముతో సేబిల్వమోక్షంబు ని
త్యామర్త్యాళికి” నంచుఁ బల్కితివిగా యానంద రామాప్రభో.

శా. ఏ రామత్వముభూమిఁ బూజలశుభంబే పారగా గోరి జో
హారై దేవతలెల్లఁ గొల్వగనిలన్ 44హాలాస్యుఁడై, నిందితా
కారామారశరీరుఁడై రిపుల శిక్షంజేసి విన్నాణమౌ
నా రామత్వమవైననిన్నుఁ గొలుతున్ యానంద రామాప్రభో.

శా. దేవా రాఘవ, విష్ణుమూర్తివగు నీదివ్యావతారంబు పా
రావారప్రసృతావనిన్ నృపకుల ప్రారంభమాటన్నదా?
“నావిష్ణుః పృథివీపతీ” యనెడు వాక్యార్థంబు సార్థంబయెఁ
అవాసాధిక సర్వసద్గుణ గణా ఆనందరామా ప్రభో. 3

మ. అనఘుండీశ్వరుఁడే మహాముదముతో నార్యామహాదేవికిన్
వినుతిందారక రామనామఫలమున్ వేనోళ్ళ బోధించినన్
నినునీవైన, మహాత్వమున్ బొగడఁగా, నేనాసమర్థుండ? తె
ల్యనివాచాలుఁడ, దప్పుఁగావనగుసత్యానంద రామాప్రభో.

(43) [illegible] (44) [illegible]